ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక
తిరుపతి నెల్లూరు
శనివారం ఫిబ్రవరి 24 2024 పేజీలు : 8





# ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు

- వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ
- అన్ని పోలింగ్ స్టేషన్లలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు

2







# నెల్లూరు సిటీలో...
# వైసీపీ ఖాళీ!

- మాజీ మంత్రి డాక్టర్ నారాయణ సమక్షంలో జోరందుకున్న చేరికలు
- రోజురోజుకు భారీగా చోటుచేసుకుంటున్న మార్పులుచేర్పులు
- 3, 4, 54 డివిజన్ల పరిధిలోని పలువురు వైసీపీని వీడి టీడీపీలో చేరిక
- ప్రజాధరణతో టీడీపీ ప్రభుత్వం రాగానే నెల్లూరును స్మార్ట్‌సిటీగా చేస్తా
- మాజీ మంత్రి డాక్టర్ నారాయణకు ఘనస్వాగతం పలికిన ప్రజలు
- పార్టీలో చేరిన వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన నారాయణ, కోటంరెడ్డి

2

## బడుగుల భగవంతుడు చంద్రబాబు

2

- టీడీపీ పాలన ఎప్పుడూ బీసీలకు స్వర్ణయుగమే : మాజీ మంత్రి సోమిరెడ్డి.
- బీసీల ద్రోహి జగన్ మోహన్ రెడ్డిని ఇంటికి పంపాలి
- రానున్న 60 రోజులు కష్టపడండి
- చంద్రబాబును తిరిగి సీఎంగా చూడాల
- జయహో బి.సి. సభలో ప్రజలకు పిలుపు
- నరుకూరు లో దద్దరిల్లిన జయహో బి.సి. సభ
- అక్రమ కేసులు పెట్టటంలో దిట్ట.. కలెక్షన్ కింగ్ కాకాని.
- జయహో బిసి సభలో సోమిరెడ్డి.





## వైకాపాను గద్దె దించేందుకు...
# ప్రజలు సిద్ధం

అరాచక ప్రభుత్వ కుట్రలను...సైన్యంలా తిప్పికొట్టాలి

- మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్
- గెలుపు కోసం అడ్డదారులు తొక్కుతున్న వైకాపా
- ఎలాంటి పరిస్థితులు వచ్చిన ధైర్యంగా పోరాడాలి
- గూడూరు నియోజకవర్గంలో తేదేపా కు పోటీనే లేదు

4

ప్రజాప్రశ్న శనివారం 22 ఫిబ్రవరి 2024

# టెన్త్, ఇంటర్ పరీక్షలకు పటిష్ఠ ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ హరినారాయణన్

**జిల్లాలో 81 కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు**

- 52,076 మంది విద్యార్థులు హాజరు
- 176 పరిక్ష కేంద్రాల్లో 10వ తరగతి పరీక్షలు
- 32, 834 మంది విద్యార్థులు హాజరు
- ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు



**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** జిల్లాలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను పటిష్ఠం గా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ వీడియో కాన్ఫరెన్స్ లో ఉన్నతాధి అధికారులకు వివరించారు. గురువారం విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, విద్యా శాఖా ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్, విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్, ఇంటర్మీడియట్ విద్య కమీషనర్ సెక్రటేరియట్ నుండి 10 వ తరగతి, ఇంటర్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా నెల్లూరు కలెక్టరేట్ నుండి కలెక్టర్ హరి నారాయణన్ పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణ పై సంభందిత అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించి, ఆదేశాలు ఇచ్చామని వివరించారు. జిల్లా లో 81 కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తున్నా మన్నారు. ఇంటర్మీడియట్ లో 52,076 మంది పరీక్షలు రాయవలసి వుందని, 4 ఫ్లయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లావ్యాప్తంగా 176 పరీక్షా కేంద్రాల్లో జరగనున్న 10వ తరగతి పరీక్షలకు మొత్తం 32834 మంది విద్యార్థులు హాజరుకానున్నారని కలెక్టర్ వివరించారు. జిల్లా వ్యాప్తంగా 10 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. పరీక్షల సమయంలో విద్యుత్ సరఫరా కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ రెండు పబ్లిక్ పరీక్షలకు సంబంధించి పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. పరీక్షా కేంద్రాలలో వసతులు పరిశీలించ డానికి మున్సిపాలిటీలు, మండల కేంద్రాల్లో సమన్వయ కమిటీలను ఏర్పాటు చేశామని , అన్ని పరీక్షా కేంద్రాల్లోవిద్యుత్ , త్రాగునీరు, ఫర్నీచర్ ఉన్నాయో లేవో సర్టిఫికేట్లు వారు జారీ చేశారన్నారు. పోలీస్ శాఖ ద్వారా పరీక్ష కేంద్రాల వద్ద గట్టి భద్రతా ఏర్పాట్లను చేయాలని, పరీక్షల సమయంలో 144 సెక్షన్ అమలు చేయనున్నా మన్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలో ఎక్కడా కూడా జిరాక్స్ కేంద్రాలు ఉండకుండా చర్యలు చేపట్టామన్నారు. పరీక్షా కేంద్రాలకు ఎటువంటి మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచీలు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించకుండా ఆదేశాలు ఇచ్చామన్నారు పరీక్షా కేంద్రాల్లో గుర్తింపు పొందిన అధికారులు, సిబ్బంది మాత్రమే ఉండాలని, ఇతర వ్యక్తులు రాకుండా చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశాలు ఇచ్చామన్నారు.. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అన్ని పరీక్షా కేంద్రాలలో వైద్య సిబ్బంది తో ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పరీక్షల సమయంలో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సౌకర్యవంతగా పరీక్షలకు ఒక గంట ముందు గానే వెళ్ళే విధంగా బస్సులను ఏర్పాటు చేయడానికి పరీక్షా కేంద్రాల జాబితా అందజేశామన్నారు. టెన్త్, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసి పరీక్షలను విజయవంతంగా నిర్వహిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.

## మాల్ ప్రాక్టీస్ కు పాల్పడితే చర్యలు.

పరీక్షలలో మాల్ ప్రాక్టీస్ కు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రతి ప్రశ్నా పత్రం మీద క్యుఆర్ కోడ్ ఉంటుందని, ఆ క్యూ ఆర్ కోడ్ లో విద్యార్థి హాల్ టికెట్ నెంబర్, సెంటర్, స్కూల్ పేరు ఉంటాయని, ఆ పేపర్ ఎవరి దగ్గర నుండి లీక్ అయింది, ఏ సెంటర్లో, ఎవరి దగ్గరి నుండి లీక్ అయిందో తెలిసిపోతుందని అన్నారు. అందువల్ల ఎవరూ పేపర్ లీక్ చేయడం గాని, మాల్ ప్రాక్టీస్ కు పాల్పడవద్దని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ ఐ ఓ శ్రీనివాసులు, డీఈవో రామారావు , వొకేషనల్ విద్యా అధికారి వర ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పెంచలయ్య, డీఎస్పీ శ్రీనివాస రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ విజయన్, ఆర్టీసీ డిపీఎం చిరంజీవి, పోస్టల్ అధికారి రాజేష్ అడిషనల్ మున్సిపల్ కమిషనర్ శర్మద, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో స్పీడు పెంచుతున్న ఎంటెక్ బాబు



- నియోజకవర్గ కాంగ్రెస్ ఆశావహులు ఎమ్మెల్యే అభ్యర్థి ఎంటెక్ బాబు మైనార్టీ అధ్యక్షులు ఎస్కే గౌస్ మొహిద్దీన్
- అధిష్టానం అవకాశం ఇస్తే సత్యవేడు నియోజకవర్గం ను అభివృద్ధి పథంలో నడిపిస్తాం

**బి యన్ కండ్రిగ ప్రతినిధి ( ప్రశ్న న్యూస్ ) :** తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ పరిధిలో స్పీడ్ పెంచుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి (ఆశావహులు) ఎంటెక్ బాబు. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో విస్తృతంగా పర్యటిస్తూ అక్కడ సమస్యలు ను తెలుసుకుంటున్నామని తెలిపారు.ఈ నేపథ్యంలో నే వెస్ట్ వరత్తూరు పంచాయితీ కి చెందిన దివంగత నేత సీనియర్ నాయకులు సుందరరామిరెడ్డి తనయుడు నాగేంద్ర రెడ్డి ని కలిసి ఆయన ఆరోగ్యం పై ఆరా తీశారు.అనంతరం అధిష్టానం ఎమ్మెల్యే గా అవకాశం కల్పిస్తే మీ మద్దతు ఉండాలని కోరుతూ, ఆయన ఆశీసులు తీసుకున్నారు.వీరితో పాటు సత్యవేడు నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షుడు ఎస్కే గౌస్ మొహిద్దీన్ కూడా పాల్గొన్నారు. తదనంతరం వరదయ్యపాలెం మండలంలోని ముస్లింపాలెం లో కాంగ్రెస్ పార్టీ మేనిపెస్టో తో కూడిన కరపత్రాలను పట్టుకుని ప్రచారం చేశారు.ఇందిరమ్మ రాజ్యం తిరిగి రావాలంటే,అటు కేంద్రం లోను,ఇటు రాష్టం లోను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సి ఉందని,నేడు రాష్ట్ర నిరుపేద కుటుంబాలు కడుపునిండా అన్నం తింటూ సంతోషం గా ఉండటానికి ఆ రోజు తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకమే ఉదాహరణకు చెప్పుకోవచ్చని పేర్కొన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ ని అధికారంలోకి తిరిగి తీసుకురావడానికి ప్రజాధారణ పెరుగుతున్నట్లు ఆయన గుర్తుచేశారు. వై యస్ షర్మిల రాకతో కాంగ్రెస్ పార్టీ జోష్ మీద ఉన్నట్లు,మేమంతా రాజన్న బిడ్డ షర్మిల నాయకత్వంలోనే పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్కే జాను,అన్వర్,మాక్బుల్, బాబు,అక్బర్, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.





# షర్మిలకు రాజకీయ అవగాహన లేదు

- అందుకే జగనన్నపై విషం చిమ్ముతోంది
- తిరుమలలో మంత్రి రోజా ఫైర్



**తిరుమల ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** రాజకీయ అనుభవం లేని వైఎస్ షర్మిల రెండు పార్టీ ల మధ్య పావుగా మారి, జగన న్నపై విషం చిమ్ముతోందని మంత్రి ఆర్కే రోజా ధ్వజమెత్తారు. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని శుక్రవారం ఉదయం ఆమె దర్శించుకున్నా రు. అనంతరం ఆలయం వెలుపలికి వచ్చిన మంత్రి మీడియాతో మాట్లాడారు. డీఎస్సీపై వస్తున్న ఆరోపణలపై ఆమె స్పందిస్తూ.. చంద్రబాబు నాయుడు 1998, 2008, 2018 డిఎస్సీల ద్వారా ఇవ్వాల్సిన దాదాపు 17వేల భర్తీలను ఈరోజు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి భర్తీ చేశారని తెలిపారు. ఇది కాకుండా మరో ఆరువేల భర్తీలకు నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. నాలుగున్నర ఏళ్లుగా ఆంధ్రప్రదేశ్ లో లేకుండా, తెలంగాణకు వెళ్లి నేను తెలంగాణ బిడ్డను, తెలంగాణకు అండగా ఉంటానని చెప్పిన ఆమె, ఈరోజు జగనన్న పై విషయం చిమ్ముతోందని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. షర్మిలకు రాజకీయ అవగాహన లేదు అనడానికి నిన్న ఆమె చేసిన హడావిడి చూస్తేనే అర్థమవుతోందని ఎద్దేవా చేశారు. షర్మిల ఆరాటాలు, పోరాటాలు చూస్తే ప్రజలకు ఇప్పటికే విషయం అర్థం అయిపోయిందన్నారు. ఇదంతా కేవలం చంద్రబాబు నాయుడు, కాంగ్రెస్ పార్టీ కలిసి ఆడుతున్న నాటకం అన్నారు. ఇందులో షర్మిలను పావుగా వాడుకుంటున్నారన్నది అందరికీ అర్థమవుతోందని స్పష్టం చేశారు. ఆస్తుల పంపకాల విషయంలో చంద్రబాబు ఎంత మంచోడో, వాళ్ళ అన్నా, తమ్ముడు, అక్క, చెల్లెలు, భార్యకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. వైఎస్ కుటుంబంలో ఆస్తుల పంపకాల విషయంలో ఏదో పిచ్చి మాటలు తప్ప మరోటి లేదన్నారు. దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి తన బిడ్డలు జగనన్నకు షర్మిలకు పేరు ప్రఖ్యాతలతో పాటు ఆస్తులను కూడా ఎప్పుడో రాసి, పంచిచ్చేశారని ఆమె గుర్తు చేశారు. ఇప్పుడు ఇలాంటి లేనిపోని పిచ్చి మాటలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు.

# మేనకూరులో బిజెపి ప్రజా పోరు



**నాయుడుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** నాయుడుపేట మండలంలోని మేనకూరులో శుక్రవారం భారతీయ జనతా పార్టీ ప్రజాపోరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అవినీతి,అక్రమాలు,ఇసుక,గ్రావెల్ అక్రమ తరలిస్తున్న వైనాన్ని వివరించారు.అలాగనే కేంద్ర పథకాలను రాష్ట్ర పథకాలుగా పేర్లు మార్చి చెప్పుకోవడం,మాటలకే పరిమితమైన హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు.పేద ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న సేవకుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని కొనియాడారు. ప్రధాని మోడీ ఆశయాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ రంగినేని కృష్ణయ్య,ప్రజాపోరు సూళ్లూరుపేట అసెంబ్లీ కన్వీనర్ బొల్లకాయల విజయభాస్కర్,బిజెపి మాజీ జిల్లా కార్యదర్శి ఆశా చెంచు కిష్టయ్య, నంది మండలం చంద్రారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పుట్టు సూరిబాబు, పుట్టి వీరయ్య, కోకన్వీనర్ మురళి పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న శనివారం 22 ఫిబ్రవరి 2024

# మీ అభిమానం చూస్తుంటే లక్ష మెజార్టీ పక్కా



- గూడూరు నియోజకవర్గ తేదేపా అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్
- అసత్యాలు,అబద్ధలతో కలగలిపి పుట్టింది వైసిపి
- ప్రభుత్వ భూముల ఆక్రమణకు, ఇసుక మట్టి దోపిడీ వైసిపికి పేటెంట్
- రాష్టానికి రాజధాని లేకుండా చేసిన ఘనత వైకాపా దే
- మద్యపాన నిషేధంపై మడమతిప్పి మాట తప్పిన జగన్ మోహన్ రెడ్డి
- ఉద్యోగులను ,రైతులను, మహిళలను మోసం చేసిన మాయిల్ ఫకీర్
- టక్కు టమారా విద్యలతో రాష్ట్ర సంపదను కొల్లగొట్టిన వైకాపా ప్రభుత్వం

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** రాష్ట్ర అభివృద్ధిని మరచి, అందని కాడికి దోచుకో దాచుకో అన్న నినాదంతో ముందుకెళుతున్న జగన్ ఆటలు ఇక సాగవని మాజీ ఎమ్మెల్యే గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ అన్నారు. ప్రతిపక్షాలను అణగదొక్కాలన్న వైసిపి దురాగతాలను ప్రజలు గమనిస్తున్నారని,రానున్న ఎన్నికల్లో అధికార పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్తారని అన్నారు. బాబు షూరిటి %--% భవిష్యత్ కి గ్యారెంటీ ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో బాగంగాచిల్లకూరు మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి సూచనల మేరకు. శుక్రవారం ఏరూరు పంచాయతీ నందు స్థానిక నాయకులు పూడిపర్తి ప్రవీణ్ రెడ్డి,దయానంద రెడ్డి, ఉడతా శ్రీనివాసులు, రాజయ్య ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా.ఏరూరు పంచాయతీ-అల్లీపురం, యెరూరు బి సి కాలనీల నందు ప్రజలను కలసి రాష్ట్ర ప్రభుత్వ ఆరాచక పాలన గురించి తెలుపుతూ సూపర్ 6 పథకాలు గురించి ప్రజలకు వివరించారు.ఆనంతరం మాజీ ఎమ్మెల్యే గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిని మరచి, అందని కాడికి దోచుకో దాచుకో అన్న నినాదంతో ముందుకెళుతున్న జగన్ ఆటలు ఇక సాగవని మాజీ ఎమ్మెల్యే గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ అన్నారు. ప్రతిపక్షాలను అణగదొక్కాలన్న వైసిపి దురాగతాలను ప్రజలు గమనిస్తున్నారని,రానున్న ఎన్నికల్లో అధికార పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్తారని అన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే మహానాడులో మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ విడుదల చేసిన మేనిఫెస్టోను అమలు చేస్తారని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీని రానున్న ఎన్నికల్లో గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఆయన వెంట పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు. గత ప్రభుత్వ హయాంలో పంచాయతీ నందు సుమారుగా 8 కోట్ల 41లక్ష ల 23 వేల అభివృద్ధి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీది.గ్రామంలో సుమారుగా 2 కోట్ల 48 లక్షల రూపాయలతో సిసి రోడ్డు లు వేశాం.ఇప్పటి వరకు ఈ ప్రభుత్వం వచ్చి 4 సంవత్సరాల పైగా అయినప్పటికీ, ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమిలేదు. ఇక్కడే కాదు రాష్ట్రం మొత్తం మీద ప్రభుత్వం పని అయిపోయిందని అందరూ సంసిద్ధంగాలి ఉన్నారు ఈ ప్రభుత్వాన్ని ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు సన్నారెడ్డి వెంకటరమణారెడ్డి,నియోజకవర్గం రైతు అధ్యక్షులు భాస్కర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి నెలటూరు చిరంజీవి, మాజీ ఎంపీటీసీ అన్నం మునిశేఖర్ గౌడ్,మూగ శంకరయ్య,మేఘనూరు వెంకటకృష్టయ్య, బిసి సెల్ మండల అధ్యక్షులు మేకల కుమార్,వేదనపర్తి కృష్ణ రెడ్డి,కోటేశ్వర రాజు, వెంకయ్య,అశోక్, నవీన్ చంద్ర మహిళలు గుండాల లీలావతి, దాసరి శైలజ, నెలటూరు సుప్రజ స్థానికులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





అసత్యాలు ,అపద్దాలతో పుట్టిన పార్టీ వైసిపి అని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ అన్నారు. ప్రజలు , నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలతో కలిసి ఇంటింటికి కరపత్రాలు పంచారు. చిల్లకూరు మండలానికి చేరుకున్న తెలుగు దేశం పార్టీ అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ కి కాలనీవాసులు, నాయకులు గజమాలవేసి, పూల వర్షం కురిపిస్తూ అఖండ స్వాగతం పలికారు. పాశిం సునీల్ కుమార్ అందరినీ పేరుపేరునా పలకరిస్తూ యోగక్షేమాలు తెలుసుకుంటూ, ప్రభుత్వ అక్రమాలు అవినీతిపై ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. కాలనీవాసులు తమకు పూర్తిగా మౌలిక సదుపాయాలు కొరవడినట్లు వాపోయారు.ఒక్క ఛాన్స్ పేరుతో వచ్చి చెప్పిన మాటలకు మోసపోయామని, తమ కష్టాలను తామే కొనితెచ్చుకున్నామని వివరించారు. ఎన్నికల ముందు చెప్పిన మాటలను పూర్తిగా మరిచిపోయి గ్రామాలలోకి రావటం వైసిపి వారు మానివేశారని తెలిపారు. 2024 ఎన్నికలలో తాము మోసకారులకు ఏ విధంగా బుద్ధి చెప్పాలో ఇప్పటికే నిర్ణయించుకున్నామని చెప్పారు. తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేస్తున్న డాక్టర్ పాశిం సునీల్ కుమార్ అనే మీకు అఖండ మెజారిటీ సంపాదించి పెట్టడానికి తామంతా కంకణబద్దులమై ఉన్నామన్నారు. జగన్మోహన్రెడ్డి అరాచకాలే భస్మా సుర హస్తంలా వైసీపీని ముంచడం తథ్యమని. చంద్రబాబు నాయుడుకు దైవం అండగా ఉందని, జగనాసురుడిని రాష్ట్రం నుంచి తరిమేయాలని ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ అన్నారు. బాబాయి మర్డర్ నుంచి చంద్రబాబు అరెస్టు వరకు ఒకొక్క ఘటన జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని పాతాళంలోకి తొక్కే యమపాశం కానున్నాయన్నారు.



## వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధికి అభినందనల వెల్లువ

- మగ్ధూమ్ భాయ్ కి శాలువా కప్పి సన్మానిస్తున్న స్థానిక మైనారిటీ నాయకులు

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా మగ్దూమ్ మొహిద్దీన్ ను ఆ పార్టీ అధినేతలు ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక దర్గావీధిలో ఉన్న మైనారిటీ కార్యాలయంలో గూడూరు మైనారిటీ నాయకులు మగ్ధూమ్ మొహిద్దీన్ కు శాలువా కప్పి, బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా వైసీపీ మైనారిటీ సెల్ పట్టణాధ్యక్షులు షేక్ జహీర్, పార్లమెంటు నియోజకవర్గ నాయకులు జీ. జలీల్ మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీకు మగ్దూమ్ మొహిద్దీన్ నిస్వార్థ సేవలందిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మైనారిటీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆయన మరిన్ని ఉన్నత పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించినందుకు జగనన్నకు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజద్ భాయ్ కి, నియోజకవర్గ సమన్వయ కర్త మేరిగ మురళీధర్ కి, వైసీపీ మైనారిటీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు జనాబ్ వి. ఖాదర్ బాషాకి మగ్ధూమ్ భాయ్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. మగ్ధూమ్ ను సన్మానించిన వారిలో షేక్ జహీర్, జీ. జలీల్, బాబు, అల్తాఫ్, అర్షద్, యస్థాని, షాకీర్, కరీముల్లా పాల్గొన్నారు.

## కిలివేటి మస్తానమ్మకు ఘన నివాళి



**తడ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాతృమూర్తి, కాదలూరు సర్పంచ్ కిలివేటి మస్తానమ్మకు రాజ్యసభ సభ్యులు బీరా మస్తాన్ రావు,నెల్లూరు కార్పొరేషన్ మేయర్ స్రవంతి జయ వర్ధన్ లు నివాళులర్పించారు. కిలివేటి మస్తానమ్మ బుధవారం రాత్రి కన్నుమూసిన విషయం తెలిసిందే, సమాచారం తెలుసుకున్న రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు, నెల్లూరు కార్పొరేషన్ మేయర్ స్రవంతి జయ వర్ధన్ ల తోపాటు పలువురు వైసిపి నాయకులు శుక్రవారం కాదలూరు గ్రామంలోని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య నివాసానికి చేరుకుని మస్తానమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే సంజీవయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.



ప్రజాప్రశ్న
శనివారం 22 ఫిబ్రవరి 2024




## ఐ సి ఎస్ రోడ్డులో వికాసిత్ భారత్ కార్యక్రమం.

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** గూడూరు పురపాలక సంఘంలోని ఐ సి ఎస్ రోడ్ లో జరిగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వికసిత్ భారత్ సంకల్పయాత్ర యొక్క ముఖ్య ఉద్దేశం .కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాల. మోడీ చేస్తున్న సంస్కరణల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. పలువురు అర్హులైన మహిళలకు విశ్వకర్మ యోజన ద్వారా కుట్టు మిషన్లు కావలసిన వారి పేర్లను నమోదు చేయడం జరిగింది. తిరుపతి జిల్లా పార్లమెంటరీ మహిళా కార్యదర్శి బిందు రెడ్డి మహిళా కార్యకర్తలు .పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన శ్రీ గోవిందరాజస్వామివారి తెప్పోత్సవాలు

**తిరుపతి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** శ్రీ గోవిందరాజస్వామివారి తెప్పోత్సవాలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. ఇందులో భాగంగా ఉదయం 10.30 నుండి 11.30 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనంలతో అభిషేకం చేశారు. అనంతరం సాయంత్రం 6.30 నుండి రాత్రి 8 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేతంగా శ్రీ గోవిందరాజస్వామివారు తెప్పపై విహరించి భక్తులకు కనువిందు చేశారు. అనంతరం ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను అనుగ్రహించారు. తెప్పలను అధిరోహించిన స్వామి, అమ్మవార్లు పుష్కరిణిలో మొత్తం ఏడు చుట్లు తిరిగి భక్తులను కటాక్షించారు.ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి శాంతి, ఏఈవో శ్రీ మునిక్రిష్ణారెడ్డి, సూపరింటెండెంట్ శ్రీ మోహన్ రావు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రైతులకు మద్దతు ధర కల్పించాలి




**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ వద్ద శుక్రవారం కేంద్ర బి.జె.పి. మొండి వైఖరు కి నిరసనగా దేశవ్యాప్తంగా జరిగే నిరసన కార్యక్రమం లో భాగంగా రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు రైతు సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా గూడూరు డివిజన్ రైతు సంఘం నాయకులు జోగి. శివకుమార్ మాట్లాడుతూ కనీస మద్దతు ధర కోసం దేశవ్యాప్తంగా రైతాంగ పోరాటం తీవ్ర స్థాయిలో జరుగుతూ ఉన్నదని,తెలిపారు. పంజాబ్ లో జరిగిన పోలీస్ కాల్పుల్లో 21 సంవత్సరాల యువరైతు శుభకరన్ సింగ్ చనిపోవడం జరిగింది, దీనికి ముందు 70 సంవత్సరాల కలిగిన ఒక రైతు గుండెపోటుతో మరణించడం జరిగిందని, ఇందుకు కేంద్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించవలసి వస్తుందన్నారు. గూడూరు సి.ఐ.టి.యు పట్టణ అధ్యక్షులు బి.వి.రమణయ్య మాట్లాడుతూ కేంద్ర బి.జె.పి ప్రభుత్వం రైతులకు మద్దతు ధర చెల్లిస్తామని, కేసులు ఎత్తివేస్తామని ఇచ్చిన అనేక హామీలు ఉల్లంఘించడం జరిగిందని పేర్కొన్నారు. స్వామినాథన్ కమిటీ సిఫారసులను వెంటనే అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం క్రూరత్వంగా వ్యవహరించి ఒక యువ రైతును బలి తీసుకోవ దానికి కారణం అయిందని పేర్కొన్నారు., కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించవలసి వస్తుందని, ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. పట్టణ కార్యదర్శి ఎస్. సురేష్ మాట్లాడుతూ రైతాంగానికి కనీస మద్దతు ధర చట్టం కోసం రైతాంగం చేస్తున్న పోరాటంపై హర్యానాలోని బి.జె.పి. ప్రభుత్వం రైతులపై దాడులు జరపడం నిరసిస్తూ సి.ఐ.టి.యు తీవ్రంగా ఖండిస్తూ రైతులకు సంపూర్ణ మద్దతు సంఘీభావాన్ని ప్రకటించడం జరిగింది. సీనియర్ నాయకులు టి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ బి.జె.పి. ప్రభుత్వం రైతుల ఉద్యమం పై ఉక్కు పాదం మోపడం అమానుషమని, ఈ ఘటనను, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు అడపాల ప్రసాద్, మున్సిపల్ సంఘం పట్టణ నాయకులు బి.రమేష్ ధారా కోటేశ్వరరావు, బి. చంద్రయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# కరుణన్నా.. మీ సహాయం చరిత్ర మరవదు





- మా జీవితాల్లో వెలుగులు నింపిన మీ రుణాన్ని సరైన సమయంలో తీర్చుకుంటాం..
- 30 ఏళ్ల సొంతింటి కల నేరవేర్చిన మీకు మా కుటుంబ సభ్యులతో సహా అండగా ఉంటాం...
- భూమన ఆత్మీయ సన్మానసభ లో నినదించిన టీటీడీ ఉద్యోగులు, సిబ్బంది
- భూమన కరుణాకర రెడ్డి లాంటి చైర్మన్ గతంలో లేరని, భవిష్యత్ లోనూ రాలేరని ప్రశంసలు
- టీటీడీ ఉద్యోగులు చూపిన ఆదరాభిమానానికి భూమన కరుణాకర రెడ్డి కంట ఆనంద భాష్పాలు

**తిరుపతి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డికి టీటీడీ ఉద్యోగ సంఘాలు, ఉద్యోగుల ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం నిర్వహించారు. తమ సంక్షేమ ప్రయోజనాల కోసం నిరంతర కృషి చేస్తున్నందుకు కృతజ్ఞతగా... భూమన కరుణాకర రెడ్డిని ప్రత్యేకంగా ఆహ్వానించి, శుక్రవారం సాయంత్రం టీటీడీ పరిపాలన భవన ప్రాంగణంలో ఘనంగా సత్కరించారు. టీటీడీ పరిపాలన భవనం ఎదుట గజమాలతో స్వాగతించారు. గ్రీన్ కార్పెట్ పరిచి, పూల వర్షం కురిపిస్తూ, మేళతాలాలతో సభా వేదిక వద్దకు తీసుకొచ్చారు. సభా ప్రాంగణం టీటీడీ ఉద్యోగులు, సిబ్బందితో కిటకిటలాడింది. ఇలా టీటీడీ ఉద్యోగులు ఆదరాభిమానం చూపడంతో భూమన కరుణాకర రెడ్డి కళ్లు ఆనంద భాష్పాలతో నిండిపోయాయి. వేదిక వద్ద కొంత సేపు భూమన భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా టీటీడీ ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ భూమన కరుణాకర రెడ్డిపై ప్రశంసల వర్షం కురిపించారు.

టీటీడీ ఉద్యోగులు, కాంట్రాక్ట్ సిబ్బంది, కార్పొరేషన్ కార్మికుల సంక్షేమం కోసం అన్ని విధాల కృషి చేస్తూ...మరో వైపు సనాతన హిందూ ధర్మ పరిరక్షణ కోసం చేస్తున్న కృషిని ప్రశంసించారు. టీటీడీ చరిత్ర లో భూమన కరుణాకర రెడ్డి లాంటి చైర్మన్ లేరని, భవిష్యత్ లో కూడా భూమన కరుణాకర రెడ్డి లాంటి చైర్మన్ వస్తారన్న విశ్వాసం తమకు లేదంటూ తమ అభిమానాన్ని చాటారు. తమ సంక్షేమం కోసం నిరంతర కృషి చేస్తున్నభూమన కరుణాకర రెడ్డికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. సరైన సమయంలో రుణం తీర్చుకుంటామని నినదించారు.ప్రపంచంలో మరెక్కడా లేనివిధంగా టీటీడీ ఉద్యోగులకు చేయూత నిచ్చారని ప్రశంసించారు. 5,192 మందికి భూమన కరుణాకర రెడ్డి ఇంటి స్థలాలు ఇవ్వడం ద్వారా చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. మిగిలిన వారికి కూడా ఇంటి స్థలాలు మంజూరు ప్రక్రియ దాదాపు కొలిక్కి రావడం సంతోష కరమన్నారు.

టీటీడీ చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయేలా, ఇలాంటి అనేక సాహసోపేత నిర్ణయాలను తీసుకున్న ఘనత భూమన కరుణాకర రెడ్డి కే దక్కుతుందన్నారు. ఈ కారణంగా భూమన కరుణాకర రెడ్డి టీటీడీ చరిత్రలో చెరగని ముద్ర వేశారని ప్రశంసల వర్షం కురిపించారు. ముఖ్యంగా 30 సంవత్సరాలకు పైగా ఇళ్ల స్థలాల కోసం అనేక సవాళ్లను, ఒడిదుడుకులను ఎదుర్కొన్నామని గతాన్ని గుర్తుకు తెచ్చుకున్నారు.

ఈ క్రమంలో న్యాయపరమైన ఇబ్బందులను కూడా ఎదురైనట్టు చెప్పారు. అయితే భూమన కరుణాకర రెడ్డి చొరవతో అన్నింటిని అధిగమిస్తూ తమ సొంతింటి కల సహకారం చేశారని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చి, టీటీడీ ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి, భూమన కరుణాకర రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఇంటి స్థలాల కోసమే ఎనిమిది వందల నుంచి తొమ్మిది వందల ఎకరాల భూములను కొనుగోలు చేస్తూ, ఇందుకోసం 80కోట్ల రూపాయలకు పైగా కోసం టీటీడీ ఖర్చు చేయడం జరిగిందన్నారు. ప్రపంచంలో మరెక్కడా ఇంతటి సంక్షేమకార్య క్రమం జరగలేదని, మళ్లీ జరగకపోవచ్చని అభిప్రాయపడ్డారు. విధి నిర్వహణలో తప్పులు చేసిన ఉద్యోగులు, సిబ్బందిని క్షమిస్తూ తన ఔదార్యాన్ని చాటారన్నారు. ఇందులో భాగంగానే ఉద్యోగుల అప్పీళ్లను పరిష్కరించడం సంతోషకరమన్నారు. అదేవిధంగా కార్పొరేషన్, ఔట్ సోర్సింగ్ విధానాల్లో పనిచేస్తున్న పోటు, క్యాంటీన్,ఉగ్రాణం, లడ్డూ ట్రేలు మోసే సిబ్బంది, వాహన బేరర్లు, కళ్యాణకట్ట ఉద్యోగులు, వేద పాఠశాలలో పనిచేస్తున్న వేద పండితులు, ఫారెస్ట్ ఉద్యోగులకు జీతభత్యాలు తాము ఊహించిన దానికంటే అనూహ్యంగా పెచ్చించి, అందరి జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు. గతంలో కూడా ఎన్నో మేళ్లు చేశారని గుర్తు చేశారు. సనాతన ధర్మ హిందూ ధర్మ పరిరక్షణ కోసమే దళిత గోవిందం, కళ్యాణ మస్తు వంటి బృహత్తర కార్యక్రమాలను దళిత వాడల్లోనూ నిర్వహించారని తెలిపారు. భూమన కరుణాకర రెడ్డికే సాధ్యమని పేర్కొన్నారు. టీటీడీ ఉద్యోగులు, సిబ్బందికి ప్రత్యేకంగా క్రీడా మైదానంతో పాటు ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేసి, ప్రోత్సహించారని తెలిపారు. క్యాస్ లెస్ విధానంలో మెరుగైన వైద్య సేవలు అందించే నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారన్నారు.

టీటీడీ ఆసుపత్రుల్లో బ్రాండెడ్ మెడిసిన్స్ అందుబాటులోకి తెచ్చిన ఘనత భూమన కరుణాకర రెడ్డిదే అన్నారు. తిరుపతి ఆవిర్భావ దినానికి సంబంధించిన చారిత్రక ఆధారాలను కూడా వెలికి తీసి...మన తిరుపతికి పుట్టిన రోజు వేడుక నిర్వహించే నూతన సంప్రదాయానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. మంగళ సూత్రాలను తయారు చేయించి, శ్రీవారి పాదాల చెంత ఉంచి, వాటిని విక్రయించాలన్న భూమన కరుణాకర రెడ్డి నిర్ణయాన్ని అంతా హర్షిస్తున్నారని తెలిపారు. గోవింద కోటి కార్యక్రమం యువతను సనాతన హిందూ ధర్మం వైపు నడిపిస్తుందన్న విశ్వాసాన్ని ప్రకటించారు. తిరుమల కళ్యాణ కట్టలో పనిచేసే పీస్ రేట్ వర్కర్లకు రెగ్యులరైజేషన్ చేయడం, హోంగార్డ్ ఉద్యోగులకు రెగ్యులరైజేషన్ చేయడం, ఎంఐజీలో రిటైర్డ్ ఉద్యోగుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వడం, విధి నిర్వహణలో మరణించిన వారికి పిల్లలకు కారుణ్య నియామకాల కింద ఉద్యోగ అవకాశం కల్పించడాన్ని ఎన్నటికీ మరచిపోలేమని తెలిపారు. పీసీపీ పెంపు, బ్రహ్మోత్సవం బహుమానం పెంపు, అమృతోత్సవ బహుమానంతో పాటు ఐదు గ్రాముల బంగారు డాలర్ ఇవ్వడం, ఇలా రెండు దశాబ్దాలుగా ఎన్నో ప్రయోజనాలు కల్పిస్తూనే ఉన్నారని తెలియజేశారన్నారు. తమకు ఇన్ని మంచి పనులు చేసిన భూమన కరుణాకర రెడ్డికి రుణపడి ఉంటామని, భూమన కరుణాకర రెడ్డి రుణం తీర్చుకుంటామని పునరుద్ఘాటించారు.

ప్రజాప్రశ్న
శనివారం 22 ఫిబ్రవరి 2024

# ఆక్రమిత స్థలంలో ఆధిపత్య పోరు

- తోపుడుబండ్లకు పన్ను కట్టాలంటూ వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు
- తోపుడుబండ్ల వ్యాపారుల మధ్య చెలరేగిన రగడ
- ఇరువర్గాల కొట్లాటలో ఇరువురికి గాయాలు
- ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గాయాలు పాలైన అక్రమణదారులు
- బాధితుల ను పరామర్శించిన వైసిపి నాయకులు బత్తిని
- ఆర్ అండ్ బి , మున్సిపల్ స్థలంలో దర్జాగా ఆక్రమణలు
- పోలీసులకు ఫిర్యాదు చేసిన ఇరువర్గాలు



**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** .గూడూరు ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డులో ఆర్ అండ్ బి, మున్సిపల్ స్థలంలో వ్యాపారం చేస్తున్న ఆక్రమణదారుల ఆధిపత్యపోరులో గొడవలు చెలరేగి గాయాలు పాలయ్యారు. వివరాల మేరకు ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డులో ఒకవైపు ఆర్ అండ్ బి స్థలంలో తాళాలు రిపేర్ చేసేందుకు ఏర్పాటు చేసుకున్న బంకు నిర్వాహకుడు, అదేవిధంగా ఆస్పత్రి గోడను ఆనుకుని గోడ కింద తోపుడు బండ్లు వ్యాపారస్తులు తమ సొంత స్థలాలు లాగా భావించుకుంటూ వ్యాపారం చేసుకుంటున్నారు. ఈ వ్యాపారస్తుల ఆధిపత్య పోరు కొన్ని నెలల నుండి జరుగుతోంది.గతంలో హాస్పిటల్ ప్రహరీ ఆనుకుని ఉండిన దుకాణాలను రోడ్డు విస్తరణ లో ఆర్ అండ్ బీ అధికారులు తొలగించారు. తొలగింపు లో దుకాణాలు కోల్పోయిన వారు తిరిగి కొట్లు నిర్మించి ఇస్తామని రాజకీయ నాయకులు ఇచ్చిన హామీలు అమలుకాక పోవడం తో అక్కడే తోపుడు బండ్లు పై వ్యాపారాలు సాగిస్తున్నారు.ఈ క్రమంలో ఎదురుగా ఆర్ అండ్ బి స్థలంలో తాళాలు రిపేరు చేసుకునే నిర్వాహకుడు కుమార్ హాస్పిటల్ గోడ ఆనుకుని కొన్ని తోపుడు బండ్ల ఏర్పాటు ప్రయత్నంలో స్థలం కోసం అక్కడి వారితో తరచూ వివాదాలు కు దిగేవాడని ఆరోపణలు చేస్తున్నారు.శుక్రవారం కూడా స్థలం విషయమై ఓ వృద్ధుడి తరఫున రమేష్ స్పందించడం తో కుమార్ తో వాగ్వివాదం ఏర్పడింది. కుమార్ అతని తమ్ముడు విజయ్ ను అక్కడికి పిలిచాడు.వారి బంకు ఎదురుగా ఉన్న తోపుడు బండ్ల వ్యాపారస్తుడు రమేష్, విజయ్ లు ఇరువురు కలబడి దాడులు చేసుకోవడంతో ఇరువురు గాయాలు పాలై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్స పొందుతున్న బాధితులను గూడూరు నియోజకవర్గ వైసీపీ సీనియర్ నాయకులు బత్తిని విజయకుమార్ పరామర్శించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఏదేమైనా ఆర్ అండ్ బి ప్రభుత్వ ఆక్రమిత స్థలంలో దర్జాగా వ్యాపారాలు చేసుకుంటున్నా ఆర్ అండ్ బి అధికారులు, రెవిన్యూ అధికారులు తమకేమీ సంబంధం లేదన్నట్లుగా చూసి చూడనట్లు ఉండడం పట్టణంలో పలు విమర్శలకు దారితీస్తుంది.

# మైనార్టీలను ఆదుకుంది నారాయణే!



- దుల్హన్ పథకం రద్దు చేసిన ఘనత వైసీపీదే
- గత ఐదేళ్లుగా అభివృద్ధి శూన్యం
- ఒక్క ఛాన్స్ ఇచ్చి మోసపోయాం...ఈ సారి మోసపోం
- మాజీ మంత్రి డాక్టర్ నారాయణ సతీమణి రమాదేవికి హామీ ఇస్తోన్న ప్రజలు
- నెలూరు నగరం 39వ డివిజన్‌లో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ
- రమాదేవికి ఘన స్వాగతం పలికిన డివిజన్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు

**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మైనార్టీలకు అండగా నిలిచింది మాజీ మంత్రి పొంగూరు నారాయణేనని..ఆయన సతీమణి పొంగూరు రమాదేవి తెలిపారు. బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా...ఆమె నెల్లూరు నగరం 39వ డివిజన్ లోని మూలాపేట తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ముందుగా రమాదేవికి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రమాదేవి స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలతో కలిసి డివిజన్‌లోని ప్రతీ ఇంటికెళ్లి...రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి...నారాయణను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె ప్రజల్ని అభ్యర్థించారు. ఇందుకు వెంటనే స్పందించి ప్రజలు...అమ్మ...2019లో ఒక్క ఛాన్స్ అని మోస పోయాం... ఈ సారి అలాంటి తప్పు చేయమని...ఖచ్చితంగా మా నారాయణ సార్‌ని గెలిపించుకొని తీరుతామని రమాదేవికి కొండంత భరోసా ఇస్తున్నారు.అనంతరం పొంగూరు రమాదేవి మీడియాతో మాట్లాడారు...ప్రతీ డివిజన్‌లో అనూహ్య స్పందన లభిస్తోందని తెలిపారు. గతంలో మాజీ మంత్రి నారాయణ మైనార్టీల కోసం స్కిల్ డెవలప్ మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పించే వారన్నారు. అదే విధంగా ముస్లిం సోదరుల కోసం రంజాన్ తోఫా, దుల్హన్ పథకం వంటి వాటిని తీసుకువచ్చారని




తెలిపారు. టీడీపీ హయాంలో దుల్హన్ పథకంతో రూ. 1 లక్ష ఇచ్చేవారని దాంతో పెళ్లి చేసుకునేవారని చెప్పారు. ఈ ప్రభుత్వం ఆ పథకాన్ని రద్దు చేయడంతో మైనార్టీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. 2014 నుంచి 2019 వరకు నారాయణ చేసిన అభివృద్ధేనని.. ఆ తరువాత వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. 2024లో టీడీపీ గెలుపు ఖాయమని...నారాయణ రాగానే...అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ పూర్తి చేసి దోమలు లేని నెల్లూరు నగరంగా తీర్చిదిద్దుతారని హామీ ఇచ్చారు. ఒక్క ఛాన్స్ తో తామంతా మోస పోయామని...ఈ సారి ఆ తప్పు చేయమని...మా నారాయణ సార్ ని గెలిపించుకొని...మా నెల్లూరుని అభివృద్ధి చేసుకుంటామని ప్రజలే రమాదేవికి హామీ ఇస్తుండడంతో ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, 39వ డివిజన్ అధ్యక్షుడు అన్నంగి ప్రసాద్,జనరల్ సెక్రటరీ సుజనా,యూనిట్ ఇంచార్జ్ గోపిక,పిట్ల సాయి,బూత్ కన్వీనర్ బాల్కిస, బి ఎల్ ఎ పావని రెడ్డి, కళ్యాణి ..టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రోగులకు అన్నదానం

**నాయుడుపేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నాయుడుపేట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో శుక్రవారం అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రోగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ కరీం భాయి చెంచయ్య మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఆంధ్ర బ్యాంక్ మేనేజర్ కిరణ్ కుమార్, వైసీపీ యువ నాయకులు కరీం భాయి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ అధికారంలోకి రాగానే పేదోళ్ళ సొంతింటి కలనెరవేరుస్తాం





**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు నగరం, 51 వ డివిజన్ లోని ఏబీఎం కాంపౌండ్ నందు నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ఆయన ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి నారాయణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, టీడీపీ హయాంలో పేద ప్రజల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా టిడ్కో ఇళ్లను నిర్మించామని, వైసీపీ ప్రభుత్వం వాటిని పేదలకు ఇవ్వకుండా నిర్వీర్యం చేసిందని అన్నారు. టీడీపీ హయాంలో మీ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశామని, టీడీపీ అధికారంలోకి వచ్చాక పేదోళ్ళ సొంతింటి కలను నెరవేర్చి, ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి పరుస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మీదూరి ప్రశాంత్ కుమార్, కమతం ప్రశాంత్ కుమార్, బాలా, కుమార్ మంగళం, జానా వాసు, ఎంబెటి సందేశ్, వాదనాల నరేష్, బండి ప్రవీణ్ కుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాప్రశ్న
శనివారం 22 ఫిబ్రవరి 2024

# పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు, మీడియా అనుమతి లేదు



- జిల్లా కలెక్టర్ డాక్టర్. జి.లక్ష్మీశ.
- ఈ నెల 25 ఆదివారం. 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు.
- మొత్తం 27,961 మంది అభ్యర్థులు.
- పరీక్ష కేంద్రం లోకి సెల్ ఫోన్స్ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు మరియు మీడియా అనుమతి లేదు.
- 31 రూట్లు- 61 పరిక్ష కేంద్రాలు- 61 మంది లైసెన్ ఆఫీసర్లు 61 మంది చీప్ సూపర్డెంట్లు
- ఏదైన సమాచారం కోసం 90006 65565 - 96769 28804 సంప్రదించగలరు.
- జిల్లా కలెక్టర్ డాక్టర్. జి.లక్ష్మీశ.

**తిరుపతి బ్యూరో ( ప్రశ్న న్యూస్ ):** జిల్లాలో ఈ నెల 25 న నిర్వహించే గ్రూప్ టు పరీక్షలు ఎలాంటి చిన్న పొర పాట్లు జరగకుండా విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్. జి. లక్ష్మీశ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం హాల్ నందు డిఆర్ఓ. పెంచల కిషోర్,గ్రూప్ 2.పరీక్షల విభాగం అడిషనల్ సెక్రటరీ వెంకటలక్ష్మి ల తో కలిసి ఈనెల 25 న తిరుపతి జిల్లాలో నిర్వహించే గ్రూప్ 2 పరీక్షల నిర్వహణపై రూట్ ఆఫీసర్లు, లైజన్ ఆఫీసర్లు చీఫ్ సూపర్డెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 25న ఆదివారం ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహించే గ్రూప్ 2 పరీక్షలు తిరుపతి జిల్లాలోని తిరుపతి, చంద్రగిరి, రేణిగుంట, శ్రీకాళహస్తి, పుత్తూరు, కోట, గూడూరు మండల కేంద్రాలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 61 సెంటర్స్ లో 27,894 మంది గ్రూప్ 2 పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. ఇందుకోసం 31 మందిని జిల్లా అధికారులను రూట్ ఆఫీసర్లుగాను,61 మంది తహశీల్దార్ లు, ఎంపీడీఓలను లైజన్ ఆఫీసర్లుగాను, 61 చీఫ్ సూపర్డెంట్లుగా ఆయా కళాశాలకు సంబంధించిన ప్రిన్సిపాల్స్ ను నియమించడం జరిగిందని తెలిపారు. ఉదయం 9:30 గంటలకల్లా అభ్యర్థులు వారికి కేటాయించిన పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, హాల్ టికెట్ తో పాటు ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావాలన్నారు. పరీక్ష సమయం పూర్తి అయిన తర్వాత నే బయటకు పంపించాలన్నారు. సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తువులు మరియు ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మీడియా పరీక్షా కేంద్రాల్లోనికి అనుమతించబ డదని, ఒకవేళ ఎవరైనా సెల్ ఫోన్ లు తీసుకొస్తే పరీక్ష కేంద్రం నందు ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ లో భద్రపరిచే విధంగా ఏర్పాటు చేయాలని సంబందితా కళాశాల ప్రిన్సిపాల్స్ ను ఆదేశించారు. పరీక్ష సమయం లో విద్యుత్ అంతరాయం జరగకుండా చూడాలని,పరీక్ష కేంద్రాల వద్ద త్రాగునీరు, ఓఅర్ ఎస్,మెడికల్ క్విట్ తో పాటు ఒక్క ఏ యన్ యం ఏర్పాటు చేయాలని సంబందితా అధికారులను ఆదేశించారు. విభిన్న ప్రతిభావంతుల అభ్యర్థులకు అదనంగా సమయం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో రూట్ ఆఫీసర్లు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, లైజన్ ఆఫీసర్లు, చీఫ్ సూపర్డెంట్లు తదితరులు పాల్గొన్నారు.





## ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్.

**నాయుడుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం మరియు ఎన్నికల కమిషనర్ ఉత్తర్వులు మేరకు తిరుపతి జిల్లా కలెక్టర్, సూళ్లూరుపేట రెవెన్యూ డివిజనల్ రిటర్నింగ్ అధికారి,ఆదేశాల మేరకు నాయుడుపేట పట్టణంలో పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి మున్సిపల్ కమిషనర్ శు క్రవారం బిఎల్వోలతో కలిసి పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద బిఎల్ఓ సెక్టర్ అధికారి,ఎస్ హెచ్ ఓ,ఏఈఆర్వో వారి యొక్క ఫోన్ నెంబర్లు వివరాలను అక్కడ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఓటర్లకు మరియు పోలింగ్ రోజు వచ్చే అధికారులకు ఎటువంటి అసౌకర్యములు జరగకుండా మౌలిక వసతులు ఏర్పాటును పరిశీలించి,సిబ్బందికి తగు సూచనలు జారీ చేయడం జరిగిందని కమిషనర్ తెలియజేశారు. వారి వెంట మున్సిపల్ మేనేజర్ ఖాదర్ మొహిద్దీన్,తదితరులు ఉన్నారు.

# ప్రజల్లోకి వెళ్లండి..ఉండేది చాలా తక్కువ సమయం





- మనం చేసిన అభివృద్ధిని...చేయబోయే అభివృద్ధిని తెలియజేయండి
- టీడీపీ - జనసేన పార్టీల గెలుపుకు ప్రతీ ఒక్కరం కష్టపడుదాం
- టీడీపీ నాయకులు, కార్యకర్తలకు మాజీ మంత్రి డాక్టర్ నారాయణ దిశ నిర్దేశం
- నెల్లూరు నగరం 7వ డివిజన్‌లో గెట్ టూ గెదర్

**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు నగరం 7వ డివిజన్‌లో టీడీపీ నాయకులు కిన్నెర మాల్యాద్రి ఆధ్వర్యంలో...గెటూ టూ గెదర్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ పొంగూరు నారాయణ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన...టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఇన్‌చార్జిలకు పలు సూచనలు, సలహాలు చేశారు. మనకి ఉండేది చాలా తక్కువ సమయని...మీరందరూ ప్రజల్లోకి వెళ్లి... మన ప్రభుత్వం చేసిన అభివృద్ధి...అధికారంలోకి వచ్చిన తరువాత మనం చేయబోయే అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకి క్షుణ్ణంగా తెలియజేయాలని ఆయన దిశ నిర్దేశం చేశారు. అనంతరం మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడారు. ప్రతీ నాయకుడు, కార్యకర్త ప్రజల్లోకి వెళ్లాలన్నారు. మన ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని తెలియజేస్తూ... గత ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వం అరాచకాలు, వైఫల్యాలను ప్రజలకి వివరించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన పార్టీల అఖండ మెజారిటీ కోసం...ప్రతీ ఒక్కరూ కష్టపడి పని చేయాలని సూచించారు. 2024లో అధికారంలోకి రాగానే... ఫస్ట్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, డ్రింకింగ్ వాటర్, నిరుపేదలందరికి ఇళ్ల ఇవ్వడంతోపాటు... నెల్లూరు సిటీలో పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నింటిని పరిష్కరిస్తామన్నారు. ఈ సమావేశంలో 7వ డివిజన్ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్, డివిజన్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

